నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

# మెదక్

బుధవారం 3 జనవరి 2024
WEDNESDAY, JANUARY 3, 2024
MEDAK
పేజీలు : 8
PAGES

# 'మల్లన్న' కల్యాణాన్ని దిగ్విజయం చేయాలి

- సిద్దిపేట జిల్లా కలెక్టర్ పాటిల్
- ఆలయంలో ఏర్పాట్లు పరిశీలన
- క్యూకాంప్లెక్స్ పనులపై అసహనం



కొమురవెల్లిలో బందోబస్తుపై పోలీస్ అధికారులతో చర్చిస్తున్న కలెక్టర్

6



దుబ్బాకలో మాట్లాడుతున్న సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు

# కార్యకర్తలు అధైర్యపడొద్దు

ఎన్నికల్లో గెలుపోటములు సహజమని, అధికారం కోల్పోయామని కార్యకర్తలు అధైర్యపడొద్దని, పార్టీ అండగా ఉంటుందని సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు అన్నారు. మంగళవారం దుబ్బాకలో నిర్వహించిన బీఆర్‌ఎస్ నియోజకవర్గ కృతజ్ఞత సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గత అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు మనకు స్పీడ్‌బ్రేకర్ లాంటివి అని, పార్టీకి జయాలు, అపజయాలు కొత్త కావన్నారు. ముళ్లబాటలు, పూలబాటలు అన్నీ చూశామని, ఎంపీ ఎన్నికల్లో సత్తాచాటుదామని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రానికి బీఆర్‌ఎస్ పార్టీయే శ్రీరామరక్ష అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలన్నారు. కాంగ్రెస్, బీజేపీలకు అధికారమే తప్పా ప్రజల సమస్యలు పట్టవని దుయ్యబట్టారు. కరోనా కష్టకాలంలోనూ సంక్షేమ పథకాలు ఆపలేదని, కేసీఆర్ రైతుబంధు ఇచ్చి అండగా నిలిచారని గుర్తుచేశారు.

*- దుబ్బాక / దుబ్బాక టౌన్, జనవరి 2*

- భవిష్యత్ ముమ్మాటికీ బీఆర్‌ఎస్‌దే..
- తెలంగాణకు గులాబీ పార్టీయే శ్రీరామరక్ష
- కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలుచేసి ఎంపీ ఎన్నికల్లో ఓట్లు అడగాలి
- ఎన్నికల ఫలితాలు బీఆర్‌ఎస్‌కు స్పీడ్‌బ్రేకర్ లాంటివి
- ఎంపీ ఎన్నికల్లో సత్తాచాటాలి
- దుబ్బాక ఘన విజయం కార్యకర్తలకే అంకితం
- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు
- దుబ్బాకలో బీఆర్‌ఎస్ నియోజకవర్గ కృతజ్ఞత సభ విజయవంతం
- పెద్ద ఎత్తున హాజరైన నాయకులు, కార్యకర్తలు

8



దుబ్బాకలో నిర్వహించిన బీఆర్‌ఎస్ నియోజకవర్గ సమావేశానికి హాజరైన నాయకులు, కార్యకర్తలు

# రెండో విడతకు మోక్షమెప్పుడు..?





కేసీఆర్ సర్కారు హయాంలో దళితబంధుకు శ్రీకారం

సెంటర్ స్ప్రెడ్‌లో..

- మొదటి విడత విజయవంతం
- మెదక్ జిల్లాలో 256 యూనిట్లు గ్రౌండింగ్
- 256 మందికి రూ.25.60 కోట్ల సాయం
- సంగారెడ్డి జిల్లాలో 444 మందికి లబ్ధి
- రూ.44.40 కోట్ల సాయమందించిన బీఆర్‌ఎస్ సర్కారు

తరతరాలుగా సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన దళితుల అభ్యున్నతికి కేసీఆర్ సర్కారు దళిత బంధు పథకానికి శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే. మొదటి విడుతలో సంగారెడ్డి జిల్లాలో 444, మెదక్ జిల్లాలో 256 మందిని ఎంపిక చేసి ఒక్కొక్కరికి రూ. 10 లక్షల చొప్పున సాయం అందజేసింది. ప్రభుత్వ సహకారంతో ట్రాక్టర్లు, హార్వెస్టర్లు, లారీలు, గొర్రెలు, సూపర్‌బజార్లు, పౌల్ట్రీఫాంలు, డెయిరీ ఫాంలు తదితర వ్యాపారాలు ప్రారంభించి విజయవంతంగా యూనిట్లు రన్ చేస్తున్నారు. రెండో విడత ప్రక్రియ ప్రారంభించినప్పటికీ ఎన్నికల కోడ్ రావడం.. ఎలక్షన్లలో గెలిచిన కాంగ్రెస్ దళిత బంధు పథకాన్ని 'అంబేద్కర్ అభయహస్తం'గా మార్చి జీవనోపాధి కల్పిస్తామని భరోసా ఇచ్చింది. కానీ, ఇప్పటి వరకు సెకండ్ ఫేజ్‌కు సంబంధించి ప్రభుత్వం నుంచి ఎలాంటి కదలిక లేక పోవడంతో దళితుల్లో ఆందోళన వ్యక్తమవుతున్నది. రెండో దశలో అయినా తమ పేరు ఉంటుందని భావించిన ఎంతోమంది అయోమయంలో పడిపోయారు.

*-సంగారెడ్డి/మెదక్, జనవరి 2 (నమస్తే తెలంగాణ)*

# వంద రోజుల్లో గ్యారెంటీలు అమలు



సెంటర్ స్ప్రెడ్‌లో..

నారాయణఖేడ్ ఏరియా దవాఖానలో డయాలసిస్ సెంటర్‌ను పరిశీలిస్తున్న మంత్రి దామోదర రాజనర్సింహ

- నారాయణఖేడ్ నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి
- వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ
- నారాయణఖేడ్‌లో ప్రజాపాలన, దవాఖానలో డయాలసిస్ సెంటర్ పరిశీలన
- న్యాల్‌కల్ మండలం బసంత్‌పూర్ గ్రామసభలో దరఖాస్తుల పరిశీలన

# రూ.90కోట్ల అభివృద్ధి పనులు నిలిపివేత



మాట్లాడుతున్న క్రాంతి కిరణ్

- రాజకీయ కక్షతో అందోల్ అభివృద్ధిని అడ్డుకుంటున్న మంత్రి దామోదర రాజనర్సింహ
- కేసీఆర్ ప్రభుత్వంలో మంజూరైన పనులు జరగనీయడం లేదు
- అందోల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులను అడ్డుకోవడం అన్యాయం
- ప్రెస్‌మీట్‌లో అందోలు మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్

సెంటర్ స్ప్రెడ్‌లో..